***RELEASED FROM***

***CPI(M) State Office***

H.No. 27-28-12, Yamalavari Street,
Governor Pet, Vijayawada -2
PH 0866 - 2577202, Fax : 0866-2577203.
E-mail: cpimap@gmail.com

# వామపక్ష పార్టీలు

ప్రచురణార్థం : **27.8.2021**

## విద్యుత్ ఉద్యమ అమరవీరుల 21వ సంస్మరణ సందర్భంగా
## కేంద్ర ప్రభుత్వ విద్యుత్ ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా
## జరిగే సభను జయప్రదం చేయండి.

2000 వ సంవత్సరంలో ఉమ్మడి రాష్ట్రంలో విద్యుత్ చార్జీల పెంపుదలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో ముగ్గురు యువకులు అమరులై రేపటికి 21 సంవత్సరాలు కావస్తున్నది. వారి త్యాగ ఫలితంగా ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు విద్యుత్ చార్జీలు పెంపుదలకు సాహసించలేదు. కానీ నేడు కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం మొత్తం విద్యుత్ రంగాన్నే ప్రైవేటీకరించి కార్పోరేట్లకు కట్టబెట్టేందుకు కేంద్ర విద్యుత్ చట్టానికి సవరణలు తీసుకువస్తున్నది. ఈ చట్టం అమల్లోకి వస్తే ప్రజలపై పెద్దయెత్తున భారాలు పడే ప్రమాదం ఉంది. ఉచిత విద్యుత్ లాంటి పథకాలు రైతాంగానికి, ఇతర పేదలకు క్రమేణా కనుమరుగవుతాయి.

ఈ నేపథ్యంలో ఆనాడు అసువులు బాసిన ముగ్గురుకు నివాళులు అర్పిస్తూ **"కేంద్ర ప్రభుత్వ విద్యుత్ ప్రైవేటీకరణ విధానాలకు నిరసనగా" రేపు ( 28వ తేది) ఉదయం 10 గంటలకు విజయవాడ బాలోత్సవ భవన్ (ఎం.బి.వి.కె)** సభ జరపాలని వామపక్ష పార్టీలు నిర్ణయించాయి. ఈ సభలో సి.పి.(ఐ) యం రాష్ట్ర కార్యదర్శి పి.మధు, సి.పి.ఐ. రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మరియు ఇతర వామపక్ష పార్టీల రాష్ట్ర నాయకులు పాల్గొంటారు. ఈ సభకు హాజరై జయప్రదం చేయవలసిందిగా వామపక్షపార్టీలు కోరుతున్నాయి.

జె. ప్రభాకర్

**(జె. ప్రభాకర్)**

**వామపక్ష పార్టీల తరుపున**